TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 38 | శుక్రవారం, 20 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-



# తెలంగాణలోకి మళ్లీ వరుణ ప్రతాపం

- మూడు రోజుల పాటు భారీ వర్షాలు
- ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్
- సెప్టెంబర్ 21 నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం





# స్కిల్ వర్సిటీని మీరే నడపాలి!

- వర్సిటీ బోర్డు చైర్మన్, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాతో సీఎం రేవంత్‌రెడ్డి
- సచివాలయంలో బోర్డు ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- యూనివర్సిటీ కార్పస్‌కు సహకరించాలి
- భవన నిర్మాణాల్లో భాగస్వాములు కావాలి
- శిక్షణ పొందిన వాళ్లకు మీరే ఉద్యోగాలివ్వాలి
- స్పోర్ట్స్ వర్సిటీకి బడ్జెట్లో వెయ్యి కోట్లు!: సీఎం
- వచ్చే నెల నుంచే గచ్చిబౌలిలో స్కిల్ తరగతులు
- హెల్త్ కేర్, లాజిస్టిక్స్, ఈ-కామర్స్‌లో కోర్సులు
- 2 నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు అర్హులైన వారందరికీ ఇవ్వాలి: సీఎం

హైదరాబాద్, సెప్టెంబరు 19 రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలు, అధికారులకు పిలుపునిచ్చారు. ఆ బాధ్యతను యూనివర్సిటీ బోర్డుకు అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బోర్డు ప్రతినిధులతో పాటు రాష్ట్రంలోని వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం సచివాలయంలో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్సిటీ బోర్డు చైర్మన్ ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్ శ్రీనిరాజు, బోర్డు సభ్యులు పి.దేవయ్య, సుచిత్రా ఎల్లా, సతీషరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌తో పాటు హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి, ఇతర పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఉద్యోగుల ఒక రోజు వేతనం


- సింగరేణి ఉద్యోగుల సాయం రూ.10.25 కోట్లు
- నెల జీతం రూ.2.5లక్షలు ఇచ్చిన ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్, కొత్తగూడెం, సెప్టెంబరు 19 వరద బాధితుల సహాయార్థం ఉద్యోగుల ఒక రోజు మూల వేతనాన్ని ప్రభుత్వం మినహాయించింది. ఈమేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం అన్ని కేటగిరీల ఉద్యోగులకు సంబంధించిన ఒక రోజు మూలవేతనాన్ని మినహాయిస్తున్నట్టు వెల్లడించింది. వరద బాధితుల కోసం సింగరేణి ఉద్యోగులు ఒక రోజు వేతనాన్ని సీఎంఆర్‌ఎఫకు అందించారు. ఈ మేరకు రూ.10.25 కోట్ల చెక్కును సింగరేణి అధికారులు, యూనియన్ల నాయకులు సీఎం రేవంత్‌కు అందజేశారు. అలాగే, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన ఒక నెల జీతం రూ.2.50 లక్షల చెక్కును అందజేశారు. ఫిల్మ్‌నగర్ కల్చరర్ సెంటర్ (ఎఫ్ఎన్‌సీసీ) తరపున ప్రెసిడెంట్ ఘట్టమనేని ఆదిశేషగిరిరావు రూ.25లక్షలను సీఎంఆర్‌ఎఫకు విరాళంగా అందజేశారు.



# వ్యక్తిగత అవసరాలకు ఇసుక పూర్తి ఉచితం

- వాగులు, వంకల నుంచి సమీప గ్రామాల ప్రజలు తీసుకెళ్లొచ్చు: ముఖ్యమంత్రి
- వారిని అధికారులు ఇబ్బందిపెట్టకూడదు
- ఇదే సమయంలో అక్రమ రవాణాకు చెక్
- విజిలెన్స్ వ్యవస్థను పటిష్ఠం చేయాలి
- ఇసుక పోర్టల్‌ను ఆవిష్కరించిన సీఎం



# ఇదేం ఘోరం గోవిందా!



- బాధ్యులపై కఠిన చర్యలు
- గత ప్రభుత్వంలో తిరుమల అపవిత్రం
- భక్తుల మనోభావాలను దెబ్బతీశారు ప్రక్షాళన ప్రారంభించాం చంద్రబాబు
- భక్తుల ఇష్ట ప్రసాదం భారీ కల్తీ.. తయారీకినాసిరకం నెయ్యి
- 'తిరుమల'నూ వదలని వైసీపీ భ్రష్టత్వం.. తేల్చిన కేంద్రం లేబరేటరీ
- నెయ్యి నాణ్యతపైనే తొలి నుంచీ అనుమానాలు
- కర్ణాటక నందినీ నెయ్యి అర్ధంతరంగా నిలిపివేత

# దమ్ముంటే తిరుపతికి వచ్చి ప్రమాణం చేయాలి

- వైవీ సుబ్బారెడ్డికి నారా లోకేశ్ సవాల్
- తీవ్ర రూపు దాల్చిన తిరుమల లడ్డూ వ్యవహారం
- చంద్రబాబు ఆరోపణలను ఖండించిన వైవీ సుబ్బారెడ్డి
- వైవీ అహంకార ధోరణితో మాట్లాడుతున్నారన్న నారా లోకేశ్
- రెడ్ బుక్ చూస్తే వైసీపీ నేతలు హడలిపోతున్నారని వెల్లడి



# న్యాయం చేయండి

నాకు, నా కుటుంబానికి రక్షణ కల్పించండి
విద్యాసాగర్ పెట్టిన అక్రమ కేసు ఎత్తేయండి
హోం మంత్రి అనితకు నటి జెత్వానీ వినతి



# డ్యూటీ టైం లో మద్యం సేవించి చిందులేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి శానిటేషన్ సూపర్వైజర్ కొంతమంది సిబ్బంది



జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : జగిత్యాల పరిధిలోని నల్లగట్టుపై ఉన్న చిన్నగట్టు ఆంజనేయ స్వామి ఆవరణలో మద్య మాంసలతో డిజె పాటలతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ప్రభుత్వ ఆస్పత్రి శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కొంతమంది డ్యూటీలను వదిలి చిందలేస్తూ మద్యం సేవిస్తున్నారు. డ్యూటీలు చేయాల్సిన కొంతమంది సిబ్బంది మందు తాగుతూ చిందులేస్తున్న ఘటన ఆర్ ఆర్ న్యూస్ తెలంగాణ కెమెరాకు చిక్కారు. ఇది గమనించిన శ్రీనివాస్ గౌడ్ మన వెలుగు రిపోర్టర్ పై దాడికి ప్రయత్నం చేశారు. అయితే ఈ వీడియో బయటకు వస్తే తమ ఉద్యోగాలు పోతాయని గమనించిన శ్రీనివాస్ గౌడ్ ముందుగానే స్థానిక పోలీస్ స్టేషన్ లో అక్రమ పిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే డ్యూటీ టైమ్ లో డ్యూటీ చేయాల్సిన సిబ్బంది మందు సేవించి డ్యూటీ చేస్తే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగుల ప్రాణాలు గాలిలో కలవడం ఖాయం.డెంగ్యూ వైరల్ జ్వరాలు సంభవిస్తున్న సమయంలో అత్యవసర పరిస్థితుల్లో అందులో బాటులో ఉండాల్సిన శానిటేషన్ సూపర్ వైజర్ తన సిబ్బంతో మందు తాగిస్తూ డ్యూటీకి రావడం చాలా అవమనకరం. ఇప్పటికైనా

# బీఆర్ఎస్ కార్పొరేటర్లు శ్రీశైలం గౌడ్ పెట్టిన రాజకీయ భిక్షతో బతికి, ఇవాళ ఆయననే విమర్శిస్తారా...



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ పై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గాజుల రామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మా సీఎం రేవంత్ రెడ్డి పైన, మా నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పైన మరోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే గల్లీలో కొట్టుడు ఖాయం.. మేం కాదు ప్రజలే కొడతారు. పోలీసులు కొడితే అమ్మా, అయ్యా అని బయటికి వచ్చినోడు కూడా ఎగిరెగిరి పడుతుండు.. 35 ఎకరాల ఫోర్జరి కేసులో జైలుకు వెళ్లి వచ్చినా ఒక కార్పొరేటర్ కి ఇంకా సిగ్గు రాలేదు. ఫోర్జరీలు చేసి జైలుకు వెళ్లిన నాయకులు, రాజీవ్ గృహకల్ప ఎక్స్టెన్షన్ నిందితులు సైతం కూన శ్రీశైలం గౌడ్ పై మాట్లాడటం సిగ్గు చేటు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు లుచ్చాగాళ్లు.. ఒకడేమో బాలానగర్ లాడ్జిలో దొరికిండు.. ఇంకొకడు ఫైనాన్సు ఆఫీసులో డబ్బులు వాడుకొని సామాన్యుల ముంచి కార్పొరేటర్ అయిండు. కుత్బుల్లాపూర్ లో నాళాలు, రేషన్ షాపులు, ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కూన శ్రీశైలం గౌడ్ దే కాంగ్రెస్ పార్టీ వల్ల బతికిన ఫ్యామిలీ వివేకానంద ది ప్రజలను పీడిస్తూ లుచ్చా పనులు చేస్తున్న కార్పొరేటర్లు ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజాసేవకు ముందుండాలని హెచ్చరిస్తున్నాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివేకానందకు టికెట్ రాకుండా ఎమ్మెల్సీ రాజుకు టికెట్ వస్తుందని చెప్పిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే నుండి ప్యాకేజీలు రాగానే బలవంతంగా పనిచేశారు. ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా పనిచేసింది మీరు కాదా.. ఇప్పుడు గెలవగానే మా ఎమ్మెల్యే అంటున్నారు. హైడ్రాకు భయపడేది కేవలం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు మాత్రమే. గ్రాడ్యుయేట్ చేస్తేనే మీ ఎమ్మెల్యే విద్యావంతుడా ? ఏమైనా డబల్ పీజీలు, పీ.హెచ్.డి లు చేసిండా.. అంతకంటే విద్యావంతులు మా కాంగ్రెస్ పార్టీలో చాలా మంది ఉన్నారు. మచ్చలేని నాయ కుడు కూన శ్రీశైలం గౌడ్.. ఆయనపై ఇంకోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలం ఏంటో చూపిస్తాం బిడ్డా.. ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు బొడ్డు వెంకటేశ్వరరావు, పాలకృష్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంజ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, డిసిసి ఉపాధ్యక్షులు శ్రవణ్, బండి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణా గౌడ్, బుచ్చిరెడ్డి, కూన రఘు గౌడ్, మోతే శ్రీనివాస్ యాదవ్, జయరాం, రషీద్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, పండరి, శివ కుమార్, రాధా కృష్ణ, రహ్మతుల్లా, నాయకులు బాలప్ప, చాంద్ పాషా, రషీద్ బేగ్, కృష్ణ యాదవ్, లాల్ మహ్మద్, మధు సూధన్, తదితర నాయకులు ఉన్నారు.

# నటుడు ఫిష్ వెంకట్‌కి ఆర్థిక సాయం అందజేసిన సూరారం మల్లేష్ యాదవ్



కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : కమెడియన్ విలన్ గా గుర్తింపు సంపాదించుకున్న ఫిష్ వెంకట్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పని లేదు. ప్రస్తుతం ఆయన దయనీయ స్థితిలో ఉన్నారు. ఒకప్పుడు ఎంతో మందికి దానాలు చేసిన ఆయన ఇప్పుడు వేరే వారి దగ్గర చేయి చాచే స్థితిలో ఉన్నారు. అతని పరిస్థితి తెలుసుకున్న సూరారం కాలనీ ఆనంద్ నగర్ కి చెందిన గొల్ల మల్లేష్ వెంకట్‌కు వైద్య, ఆర్థిక సహాయార్థం 50000/- యాభై వేల రూపాయలు ఎస్ ఆర్ కే హాస్పెటల్ కి వెళ్లి ఆర్థిక సాయం అందించారు....ఈ సందర్భంగా ఫిష్ వెంకట్ మాట్లాడుతూ.. "నా కష్టాన్ని తెలుసుకుని అడగకుండానే యాభై వేల రూపా యలు సహాయం అందించిన.. గొల్ల మల్లేష్ కి ధన్యవాదాలు. తెలిపారు ఆయన చేసిన ఈ సాయాన్ని ఎన్నటికి మరిచిపోలే నని, ఇందుకు నాతో పాటు నా కుటుంబం ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుందని, ఆ దేవుడి ఆశీస్సులు ఆయన పైన ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను" అని ఫిష్ వెంకట్ చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో ఎర్కళ్ రాజు ,అంజి ముదిరాజ్ , బబన్ , విక్రాంత్ తదితురులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు సహించం

## – తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి



ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు, ఎంపీ రాహుల్ గాంధీ పై బీజేపీ నాయకులు, దాని మిత్ర పక్షాలు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలకేంద్రంలోని ఐబి చౌక్ లో సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మను దహనం చెయ్యడం జరిగింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ , ఆదిలాబాద్ పార్లమెంటు నాయకురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో కిసాన్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలతో కలిసి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ గారు భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 50 శాతం కన్నా రిజర్వేషన్ లు ఎక్కువ ఇస్తామని చెప్పారు. అయితే వారు చేసిన వ్యాఖ్యలను ఇతర పార్టీ వాళ్ళు కావాలని తప్పుగా వక్రీకరించి చూపిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల్లో రాహుల్ గాంధీ గారి పై పెరుగుతున్న ఆదరణ ను తట్టుకోలేకపోతున్న బిజెపి నేతలు వరుసగా రాహుల్ గాంధీగారిపై బురదజల్లే వ్యాఖ్యలను చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టు, బిజెపి నేత తర్విందర్ సింగ్ మార్వా, మహారాష్ట్ర షిండే గ్రూప్ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంలో సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్, సింగిల్ విండో ఉట్నూర్ చైర్మన్ సామ ప్రభాకర్ రెడ్డి, ఉట్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎగ్బాల్ షేక్, మండల అధ్యక్షులు ఖయ్యూం, మాజీ సర్పంచులు ఆత్రం రాహుల్, కళావతి మహిళా నాయకురాలు రాధాబాయి, భాగ్యలక్ష్మి , కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమిలి ఎన్నికలు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి అఘాతం

## – సీపీఐ జాతీయ సమితి సభ్యుడు




కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : జమిలి ఎన్నికలు,హైడ్రా పని తీరు పై,నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష సభ్యుల మాటల యుద్ధం పై నేడు శపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయం నుండి పత్రిక ప్రకటన విడుదల చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామీ,నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం మోడీ ఒకే దేశం ఒకే ఎన్నికలు అనే ఒక ప్రజా ఆకర్షణ గల నినాదం ఉపయోగించి ప్రజలను అసలు అంశాల నుండి దృష్టి మరల్చి రాష్ట్రాలకు గల స్వయం ప్రతిపత్తిని తీసివేయ్యడానికి, ఎన్నికలు జరగాల్సిన రాష్ట్రా లకు ఎన్నికలు జరపకుండా ఆయా రాష్ట్రాలను తమకు ఇష్టమైన వారిని గవర్నర్ గా నియమించుకొని, సీబీఐ,ఈడీ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీల నాయకుల ను ఇబ్బందికి గురిచేసి ఈ దేశాన్ని నియంతృత్వంలోకి మార్చే ప్రమాదం ఉందని కావున మేధావులు, యువకులు, ప్రజలందరూ వీటిని వ్యతిరేకించాలని కోరారు. చంద్రబాబు, నితీష్ కుమార్లు ఎక్కడ గద్దె దింపుతారోననే భయంతో జమిలి ఎన్నికల ప్రతిపాదన తీసుకువచ్చారని విమర్శిం చారు. గతంలో ఒకే దేశం ఒకే పన్ను పేరుతో రాష్ట్రాల నుండి పన్ను వసూళ్ల అధికారం లాకొన్ని ఇవ్వాళ రాష్ట్రాలకు రావలసిన పన్నులను అడ్డుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ నినాదాలు కేవలం వారి అధికారం నిలుపుకో వడం కోసం,తమ పెట్టుబడిదారులకు ఉపయోగమే కానీ ప్రజలకు మాత్రం ఉపయోగం లేదని అన్నారు.

### హైడ్రా పని తీరు...

చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ భూములు కాపాడటానికి ఏర్పడిన హైడ్రా ప్రారంభంలో బాగా పనిచేసిందని, ప్రజల నుండి కూడా మద్దతు పొందిందని, దానికి సీపీఐ పార్టీ కూడా మద్దతు తెల్పిందన్నారు,కానీ మన నియోజకవర్గంలో మాత్రం కేవలం కొన్ని ప్రాంతాలో మాత్రమే కూల్చివేసి, పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రాంతంలో ఉన్న చెరువుల కబ్జాను మాత్రం పట్టించుకోలేదని అన్నారు.కేవలం చెరువులు మాత్రమే అనడం వల్ల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని,ఆ కబ్జాలను గతంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నుండి వచ్చిన ఆదేశాలు కూడా అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. కబ్జాదారుల నుండి మోస పోయిన వారికి కబ్జాదారుల నుండి నష్టాన్ని వసూలు చేసి వాటికి కారణమైన కబ్జాలు అవుతున్నపటికి అలసత్వం వహించిన రెవెన్యూ అధికారులను,అక్రమంగా ఎలక్ట్రిక్ మీటర్లు ఇచ్చిన ఎలక్ట్రిక్ అధికారులను,ఇతర సదుపాయాలు కల్పించిన ప్రభుత్వ అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.వీటి వెనుకాల ఉన్న రాజకీయ నాయకులను కూడా అరెస్టు చెయ్యాలని అన్నారు. నియోజకవర్గంలో అధికార,ప్రతిపక్ష నాయకుల మాటల యుద్ధం గత మూడు రోజులుగా నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై మరొకరు విమర్శించుకుం టు,రాజకీయాలు కలుషితం చేస్తున్నారని,2009 కి పూర్వం అధికారంలోకి వచ్చినప్పుడు వారికి ఉన్న ఆస్థి ఎంత,ఇప్పు డు వారి ఆస్థి ఎంత అది ఎలా సంపాదించారు అని చెపితే ప్రజలు కూడా స్వాగతిస్తారని,సీపీఐ కూడా స్వాగతిస్తా మని,అలాగే రెండు ప్రభుత్వాల హయాంలో జరిగిన భూకబ్జాలు, అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూమి, చెరువులు, కుంటలు,పార్కులు ఎన్ని లెక్కలు తీసి వాటిలో ఎవరికి లాభం చేకూరిందో చెపితే బాగుంటుందన్నారు. ఇరు పక్షాలు మీరు తప్పు చేశారంటే మీరు చేశారని అనడం వల్ల ప్రజల సమస్యలు పక్కదారిన పడుతున్నాయని,కావున అందరం కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేద్దామని అన్నారు. మన నియోజకవర్గనికి మంజూరు అయ్యిన గురుకుల కళాశాల,మెడికల్ కళాశాల ఇతర ప్రాంతాల్లో నడుస్తున్నాయని వాటి కోసం స్పందించి ఇక్కడికి రప్పించేలా,బస్తి దవాఖానలో మందులు లేక,పరిశుభ్రమైన మంచి నీరు రాక,రోడ్ల గుంతలు పడటం వల్ల,ఇతరత్రా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కావున వాటి కోసం తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడా నికి పని చెయ్యాలని కోరారు.

# గాంధీ ఉస్మానియా హాస్పిటల్స్ పై బురద జల్లడం బి ఆర్ ఎస్ మానుకోవాలి

## – దామోదర రాజనర్సింహ



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లి, ఇక్కడికి ట్రీట్‌మెంట్ కోసం వచ్చే నిరుపేదల మనో ధైర్యాన్ని దెబ్బతీయడం బాధాకరం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో కార్పొరేట్ హాస్పిటళ్లు ఏ విధంగా ఎదిగాయో ప్రజలందరికీ తెలుసు అని ప్రభుత్వ దవాఖాన్లను ఎలా దెబ్బతీశారో కూడా జనాలు మర్చిపోలేదు అన్నారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ దవాఖాన్లను పది సంవత్సరాల పాటు నాశనం చేసిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి కూడా అదే తరహా కుట్రలు చేయడం సిగ్గుచేటు అని గాంధీ వంటి టెర్షియరీ కేర్ హాస్పిటళ్లకు అత్యంత విషమంగా ఉన్న పేషెంట్లు వస్తారు. చివరి నిమిషం వరకూ వాళ్ల రోగాన్ని నయం చేసి, ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తిమేర ప్రయత్నిస్తారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారు. అందులో వైద్యుల తప్పేమీ లేదని ఆయన అన్నారు. అందుకే దేశంలోని ఏ టెర్షియరీ కేర్ హాస్పిటల్‌లోనైనా, ప్రతి నెలా పదుల సంఖ్యలో మరణాలు జరుగుతుంటాయి.కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్నారు. ఆయన అజ్ఞానానికి, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే ఆయన సహజ గుణానికి ఆయన మాటలు అద్దం పడుతున్నాయి. గాంధీని నాశనం చేసి, పేషెంట్లను రానీయ కుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ది చేకూర్చాలని ఆయన కుట్ర పన్నుతున్నారు. ఆ కుట్రలో భాగంగానే గాంధీ హాస్పిటల్‌పై బురద జల్లుతున్నారు అని ఇకనైనా ఇలా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేయడం మానుకోకపోతే, ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారు అన్నారు.గాంధీ దవాఖానకు వచ్చేది దొర జనం కాదు, నా జనం. నేను కూడా పాత గాంధీ హాస్పిటల్‌లోనే పుట్టిన. నా జనాల బాగోగులు చూసుకోవడం నా బాధ్యత అని ఇదివరకే చెప్పాను. మళ్లీ చెబుతున్నాను.బీఆర్ఎస్ కుట్రలను నమ్మి భయపడకండి. ధైర్యంగా వచ్చి చికిత్స చేయించుకోండి. బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెడుతున్నాం. అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పి స్తున్నాం. అని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

# పట్టభద్రుల సమస్యలు తెలిసిన ప్రసన్న హరికృష్ణ కే పట్టం కడదాం




ఆదిలాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గా నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గి ఉండి సమస్యల పరిష్కార మార్గాలు బాగా తెలిసిన అసిస్టెంట్ ప్రొఫెసర్, విన్నర్స్ పబ్లికేషన్స్ సలహాదారులు, ప్రముఖ పోటీ పరీక్షల శిక్షకులు, విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు రావాలని పరితపించే ప్రసన్న హరికృష్ణ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత పట్టభద్రులపై కలదు. ప్రసన్న హరికృష్ణను గెలిపించుకుంటే చట్ట సభల్లో అట్టడుగు, బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని, వచ్చే భావితరాల రాజకీయాలకు బాటలు వేసే యువకున్ని మనం గెలిపించుకున్నట్లు ఉంటుందనేది విశ్లేషకుల అభిప్రాయం. పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి ప్రసన్న హరికృష్ణకే పట్టం కట్టాల్సిన గురుతర బాధ్యత వారిపై కలదు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న టీ. జీవన్ రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29న ముగియనుంది. దీంతో ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించి ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ లోగా ఓటరు జాబితాను సిద్ధం చేయాలని గడువు విధించింది.ఇక సెప్టెంబర్ 30 నుండి పట్టభద్రుల ఓటరు ఎన్ రోల్ మెంట్ మొదలు కానుంది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో ప్రసన్న హరికృష్ణ కు ఆత్మీయ అనుబంధం.... ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ కు ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో విడదీయలేని ఆత్మీయ అనుబంధం కలదు. ఆయన కొన్నేళ్లపాటు ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదిలాబాద్, లక్షిటిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళిక, ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అంశాలపై పూర్తి స్థాయి పట్టును సాధించారు. అధ్యాపకుడిగా కొనసాగుతున్న సమయంలో ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల్లో విద్యార్థులకు ఉచితంగా కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్యా అవకాశాలు, ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు అనే అంశాలపై విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి జిల్లా విద్యార్థులకు చేరువయ్యాడు. వివిధ ప్రాంతాల్లో తిరిగిన సమయంలో జిల్లా ప్రజల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, వ్యవసాయ సాగు, నీటి పారుదల, విద్యావకాశాలను ప్రత్యక్షంగా చూసారు. విద్యార్థులకు జిల్లాలో ప్రస్తుతం ఉన్న విద్య సంస్థలు భవిష్యత్ లో ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉన్నత విద్య కేంద్రాలు, ముఖ్యంగా గిరిజన యూనివర్సిటీ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉన్నాడు. ఇటీవల తాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా బోథ్, నెరడిగొండ, ఇచ్చోడ, ఆదిలాబాద్. ఉట్నూర్, జన్నారం, కడెం, మంచిర్యాల, ఖానాపూర్, నిర్మల్, బైంసాలలో ఏర్పాటు చేసిన సన్నాహక సదస్సులకు హాజరైన వారినుండి సమస్యలను తెలుసుకొని రాష్ట్ర స్థాయిలో తనకు ఉన్న పలుకుబడితో ఆయా వేదికల నుండే రాష్ట్ర స్థాయి నేతల దృష్టికి స్థానిక సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరగా వారు కూడా సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సాధారణ వ్యక్తిగానే జిల్లా అభివృద్ధికి పై పరితపించే ప్రసన్న హరికృష్ణ చట్ట సభలోకి అడుగుపెడితే జిల్లా సమగ్ర అభివృద్ధికి చేయూతను అందిస్తాడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పోటీ పరీక్షల అభ్యర్థులకు ఉద్యోగ మార్గదర్శిగా ప్రసన్న హరికృష్ణ.... తెలంగాణలో సుమారు 18 ఏళ్లుగా పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న లక్షలాది మంది అభ్యర్థులకు విన్నర్స్ పబ్లికేషన్స్ పుస్తకాల ద్వారా, మోటివేషనల్ స్పీచ్, కెరీర్ గైడెన్స్, ఉచిత కౌన్సెలింగ్ ల ద్వారా సుపరిచితమైన అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ నిరుద్యోగ, ఉద్యోగుల అభ్యర్థన మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలుస్తున్నా రని సమాచారం.నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. తన పర్యటనలో ఆయన నేరుగా నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఉద్యోగులను ప్రత్యక్షంగా కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. తమ సమస్యలను తెలుసుకోవడానికి తమ దగ్గరికే రావడం పట్ల నిరుద్యోగులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ తమ మద్దతు మీకే అని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. తన పర్యటనలో ఎక్కడ లైబ్రరీ ఉంటే అక్కడి అభ్యర్థులకు పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఎలాంటి మెళకువలు పాటించాలని అనే అంశంపై మార్గనిర్దేశం చేస్తున్నారు. అనంతరం అక్కడే లక్షల రూపాయల విలువ చేసే ప్రామాణిక పుస్తకాలను, ఆన్లైన్ కోర్సులను ఉచితంగా అందజేస్తున్నారు. తన పర్యటనలో అక్కడక్కడ జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.తాను వెళ్లిన చోట్లలో నిరుద్యోగ, ఉద్యోగులనే కాకుండా అన్ని సామాజిక వర్గాల నేతలను కలుస్తూ వారి మద్దతును కూడగట్టుతున్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన వెనుక ప్రసన్న హరికృష్ణ కృషి.... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ లోను వివిధ విద్యావేత్తలతో కలిసి ప్రసన్న హరికృష్ణ సైతం సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఉద్యోగ నియామకాల్లో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై తన మిత్రుడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రెండుసార్లు కలిసి నిరుద్యోగుల అభ్యర్థనలను ముఖ్యమంత్రితో చర్చించి తాను నిరుద్యోగుల గొంతుకనని నిరూపించుకున్నారు. సామాజిక సేవకుడిగా ప్రసన్న అందించిన సేవలు.... ఒక పక్క ఉద్యోగ బాధ్యతలను నిర్వరిస్తూనే మరోపక్క అనేక సామాజిక కార్యక్రమలలోను ప్రసన్న హరికృష్ణ ముందు వరుసలో ఉంటారు. చదువుకోవాలని తపన ఉండి పేదరికం కారణంగా చదువుకోలేని వారికి ప్రసన్న అండగా నిలిచి వారు కోరుకున్నచోట చదివేలా ఆర్థికంగా చేయుతను అందించి ఎంతో మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని కాట్నపల్లి లో అనాధలైన ఇద్దరు ఆడ పిల్లలకు అన్నగా నిలిచి ఆర్థిక సహాయంను అందించారు. అలాగే ఆదిలాబాద్ జిల్లా సిరికొండ ప్రాంతానికి చెందిన యువకుడికి వైద్యఖర్చులను అందించి తన ఉదారతను చాటుకున్నాడు. కేరళ వరదల సహాయంలోను తన వంతు బాధ్యతగా నగదును అందించాడు. రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రభుత్వ స్టడీ సర్కిల్స్ లలో ఉచితంగా కెరీర్ గైడెన్సు క్లాసులను తీసుకున్నారు. ఇలా ఇటు విద్యావేత్తగాను అటు సామాజిక కార్యకర్తగాను సేవలు అందిస్తున్న ప్రసన్న హరికృష్ణ ను ఎమ్మెల్సీ గా గెలిపించుకుంటే చట్టసభల్లో అట్టడుగు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని, వచ్చే భావితరాల రాజకీయాలకు బాటలు వేసే నియామకాన్ని మనం గెలిపించుకున్నట్లు ఉంటుంది. యువతకు బాసటగా ప్రసన్న హరికృష్ణ.. మనస్సు బలంగా ఉంటే శరీరం బలంగా ఉంటుంది అనే సామెత యువత పాటించాలని చాలా రకాల క్రీడా పోటీలు నిర్వహించి,యువతకు మద్దతుగా నిలిచారు. క్రీడలలో, ఉద్యోగసాధనలో విజయం సాధించినవారు భవిష్యత్ యువకులకు ప్రేరణగా,మార్గదర్శిగా ఉండాలని వారిని ప్రతీసారి సభలు ఏర్పాటు చేసి సన్మానించడం ప్రసన్న హరికృష్ణ గారి దూరదృష్టికి నిదర్శనం. 19 ఏళ్లు సర్వీస్ ఉండగానే ఉద్యోగానికి రాజీనామా చేసే యోచన..... ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లాలోని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసన్న హరికృష్ణ ఇంకా 19 ఏళ్లు తనకు సర్వీస్ ఉండగానే చట్ట సభలోకి వచ్చి విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకురావచ్చు అనే భావనతో త్వరలోనే తన ఉద్యోగానికి రాజీనామా చేసి క్రియాశీల రాజకీయాల్లోకి రానున్నట్లు తన సన్నిహితుల ద్వారా తెలుస్తుంది.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# కుక్కలు దాడులు చేస్తుంది అధికారులకు కనిపించడం లేదా

**– మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదు**

మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : మెట్ పల్లి మున్సిపల్ పరిధిలో స్వచ్ఛతే సేవ 2024 – 25 అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులకు వీధిలో కుక్కల దాడి ఇండ్లలోకి కోతులు చొరబడి అందిన కాడికి తీసుకుపోవడం రోడ్లపై పశువులు సంచారించడంతో ఎంతోమంది యాక్సిడెంట్లకు గురి అవుతు న్నారని, ఎన్నోసార్లు వివిధ పత్రికల ద్వారా



మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదని ముందస్తు చర్యలు చేపట్టకుండా ఏదైనా అపాయం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం ఎందుకని పట్టణ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం ఉదయం తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయాలని మున్సిపల్ వాహనాలలో ప్రచారం చేస్తున్నారు కానీ ఇళ్లలో చొరబడి ఏకం చేస్తున్నాయని ఎన్నిసార్లు చెప్పినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని. ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు తప్పవు అంటూ చిన్న చితుక వీధి వ్యాపారుల నుండి జరినామాలు వసూలు చేస్తున్నారు. ప్లాస్టిక్ వల్ల ఎప్పుడో వచ్చే క్యాన్సర్ వాది గూర్చి ఆలోచిస్తున్న మున్సిపల్ అధికారులు రోజు ఎక్కడో ఒక్కచోట కుక్కలు దాడులు చేస్తున్న కుక్కలు కోతుల గురించి ఎందుకు ఆలోచించడం లేదని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నూతన సభ్యత్వ నమోదు బిజెపి నాయకుల, కార్యకర్తలదే బాధ్యత

**– సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి**
**– బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



కరీంనగర్ ప్రతినిధి ( మన వెలుగు ) సెప్టెంబర్ 19 : బిజెపి సభ్యత్వ నమోదు ప్రక్రియ పరిశీలన కోసం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం మానకొండూరు నియోజకవర్గంలోని శంకరపట్నం,మానకొండూర్, గన్నేరు వరం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బిజెపి శ్రేణులకు సభ్యత్వ నమోదుపై దిశా నిర్దేశం చేశారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మ కంగా తీసుకోవాలని, ఇది వారి బాధ్యతన్నారు. ప్రతి కార్యకర్త ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున సభ్యత్వం చేయించాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చేయించాలని ఆయన సూచించారు. బిజెపి నరేంద్ర మోడీ పాలన పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్ల శాతం, సీట్లే ఇందుకు నిదర్శనమన్నారు. కార్యకర్తల శ్రమతోనే బిజెపి నేడు ప్రపంచంలోనే నెంబర్ వన్ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. ఈ సభ్యత్వ నమోదు ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే రెండు కోట్ల పైచిలుకు నూతన సభ్యత్వాలు నమోదయ్యాయన్నారు. బిజెపి శ్రేణులు అందరూ సభ్యత్వ నమోదును సీరియస్ గా తీసుకొని పనిచేయాలన్నారు. సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో ఉంచడానికి తగిన కృషి చేయాలన్నారు ఈ కార్యకమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు దండు కొంరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్,శంకర్,శ్రీనివాస్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లతోపాటు మానకొండూరు, శంకరపట్నం, గన్నేరువరం నాయకులు కార్యకర్తలు, శక్తి కేంద్ర , బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మార్కెట్లో మహేంద్ర థార్ రోక్స్ విడుదల



ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహేంద్ర వారి నూతన వాహనం థార్ రోక్స్ ఆవిష్కరణ బీచ్ రోడ్ లోని పార్క్ హోటల్ లో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుందరం మాస్టర్ ఫేమ్ డైరెక్టర్ సంతోష్ కళ్యాణ్ వాహనాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ దూర ప్రాంత ప్రయాణాలకు కుటుంబ సమేతంగా పెళ్ళేందుకు ఈ వాహనం అనువుగా ఉంటుందని విభాగంలో ఈ వాహనం అత్యంత ఆకర్షణీయంగా ఉందని అన్నారు. అనంతరం మహేంద్ర ఏరియా సేల్స్ మేనేజర్ అంకిత్ మిశ్రా మాట్లాడుతూ మహేంద్ర థార్ విభాగంలో ఇప్పటివరకు 1.6 లక్షల వాహనాలు అమ్మడం జరిగిందని. ఈ నూతన వాహనం ఐదు డోర్లు కలిగి మొట్టమొదటిసారిగా సన్ రూఫ్ కలిగిందని ఆయన తెలిపారు అంతేకాకుండా 2184 సీసీ డీజిల్ ఇంజన్ కలిగి , అత్యధికంగా 155 కిలోమీటర్ల స్పీడును అందిస్తుందని దీని యొక్క మైలేజీ 12.4 %-% 15.2 కిలోమీటర్ల మధ్య వస్తుందని తెలిపారు అంతేకాకుండా భద్రత ప్రమాణాల రీత్యా 3. సీట్ బెల్ట్, డ్రైవర్ సీట్ అడ్జస్టబుల్ సిస్టం, 360 డిగ్రీ కెమెరా, డిజిటల్ కలర్ టి ఎఫ్ టి స్క్రీన్ కలిగి ఉందని దీని యొక్క ఎక్స్ షోరూం ధర 16 లక్షల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. కార్పొరేట్ మేనేజర్ ఎస్వీఎస్ రావు , మార్కెటింగ్ మేనేజర్ పవన్ సాయి కళ్యాణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆటోమోటివ్ మ్యానుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కార్తీక్ నాయక్, నియాన్ మోటార్స్ జనరల్ మేనేజర్ మురళి, మహీంద్రా సంస్థ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.....

# వడ్డీ రేట్లు తగ్గకపోవచ్చు..!





ముంబయి : రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రస్తుత ఏడాదిలో వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. ఇప్పటికీ నెలకొన్న హెచ్చు ఆహార ద్రవ్యోల్బణ అనిశ్చితి నేపథ్యంలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను సడలించే అవకాశం లేదన్నారు. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నాలుగు సంవత్సరాల్లో తొలిసారి రేట్ల కోతకు సంకేతాలు ఇచ్చిందన్నారు. ఇది ఇతర ఆర్థిక వ్యవస్థలలోని సెంట్రల్ బ్యాంకులను అనుసరించడానికి ప్రేరేపించవచ్చన్నారు. అయితే సెంట్రల్ బ్యాంక్‌లు దేశ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటాయన్నారు. ఫెడ్ రేట్ల తగ్గింపు ప్రభావం చూపినప్పటికీ.. ఆర్‌బిఐ మాత్రం దేశీయంగా అహార ద్రవ్యోల్బణంపై దృష్టి పెట్టనుందన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఏడాది వడ్డీ రేట్ల తగ్గింపు ఉండకపోవచ్చన్నారు. 2025 జనవరి – మార్చి త్రైమాసికం వరకు వేచి చూడాల్సి రావొచ్చన్నారు. ఇంతలో అహార ద్రవ్యోల్బణం తగ్గుదల ఉంటే తప్పా రేట్లలో తగ్గింపును ఆశించలేమన్నారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) అక్టోబర్ 7–9 తేదీల్లో భేటీ కానుంది. జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.54 శాతం గా ఉండగా.. ఆగస్టులో 3.65 శాతానికి పెరిగింది. ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. అహార ద్రవ్యోల్బణం 5.66 శాతంగా చోటు చేసుకుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరపడబోమని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల అన్నారు. దీంతో అక్టోబర్‌లో జరగనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గిస్తారన్న నిపుణులు అంచనాలకు శక్తికాంత తాజాగా చెక్ పెట్టినట్లయ్యింది. తాజాగా ఎస్‌బిఐ చీఫ్ కూడా అదే తరహాలో వ్యాఖ్యలు చేయడంతో రుణగ్రహీతల ఆశలపై మరింత నీళ్లు చల్లినట్లయ్యింది. వరుసగా రెండో నెలలోనూ ద్రవ్యోల్బణం నాలుగు శాతం కంటే తక్కువగా చోటు చేసుకుందని దాస్ గుర్తు చేశారు. అయినప్పటికీ కీలక వడ్డీరేట్ల తగ్గింపు అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. పాలసీ విధానకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. దేశంలో అధిక ధరలు నెలకొన్న నేపథ్యంలో హెచ్చు వడ్డీ రేట్లను కొనసాగించాలని ఆర్‌బిఐ ఇటీవల నిర్వహించిన ఎంపిసి భేటీలో నిర్ణయించింది. దీంతో వరుసగా తొమ్మిదో సారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా ప్రకటించింది.



# ఎగిసి..పడిన మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప నష్టాలతో ముగిశాయి. వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకొనేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశమైన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహారించారు. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం ఓ దశలో రికార్డ్ గరిష్టాలను నమోదు చేశాయి. అమ్మకాల ఒత్తిడితో తుదకు నష్టాలతో సరిపెట్టుకున్నాయి. సెన్సెక్స్ ఉదయం 83,037 పాయింట్ల వద్ద ప్రారంభమై.. ఇంట్రాడేలో ఏకంగా 83,326 సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. చివరికి 131.43 పాయింట్ల నష్టంతో 82,948.23 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ 41 పాయింట్లు తగ్గి 25,378 వద్ద నమోదయ్యింది. సెన్సెక్స్–30లో టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్, సన్‌ఫార్మా, టాటాస్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి. మరోవైపు బజాజ్‌ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ, ఎల్అండ్‌టి షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. ఆటో, ఫార్మా, మెటల్, ఆయిల్, గ్యాస్ రంగాలు 0.5 నుంచి ఒక్క శాతం వరకు తగ్గాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.7 శాతం, స్మాల్‌క్యాప్ 0.5 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.

# వజ్రాల వ్యాపారంలో భారీ సంక్షోభం..



ప్రపంచవ్యాప్తంగా 'డైమండ్' ఇప్పటికీ సంపదకు చిహ్నంగా పరిగణించబడుతుంది. కానీ.. ప్రస్తుతం ఈ రిచ్ బిజినెస్ తీవ్ర 'పేదరికం'లో సాగుతోంది. ఏకంగా 7 వేల కంపెనీలు నష్టాలను చవిచూడగా.. వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదంలో పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటి వరకు 60 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆర్థిక పరిశోధనా సంస్థ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీటీఆర్ఐ) బుధవారం విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. జీటీఆర్ఐ తన నివేదికలో భారతదేశ వజ్రాల రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, ఎందుకంటే గత మూడేళ్లలో దిగుమతులు, ఎగుమతులు రెండింటిలో భారీ క్షీణత ఉందని పేర్కొంది. ఈ కారణంగా.. రుణ చెల్లింపులలో డిఫాల్ట్ కారణంగా కంపెనీలు వేగంగా డిఫాల్ట్ అవుతున్నాయి. ఫ్యాక్టరీలు మూతపడి పెద్ద ఎత్తున ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఎకనామిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎగుమతుల ద్వారా వచ్చే ఆదాయం పెరుగుతోంది. అయితే ఆర్డర్‌లు తగ్గడం, ప్రయోగశాలలో పెరిగిన వజ్రాల నుంచి పెరుగుతున్న పోటీ కారణంగా, ప్రాసెస్ చేయని కఠినమైన వజ్రాల నిల్వ పెరుగుతోందని ఎకనామిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. ఈ రంగంలోని సమస్యలను పరిష్కరించి, ఈ రంగ భవిష్యత్తును సురక్షితంగా ఉంచడానికి తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని.. పేర్కొన్నారు.

అజయ్ శ్రీవాస్తవ ప్రకారం.. వ్యాపారంలో నిరంతర క్షీణత చెల్లింపు డిఫాల్ట్‌లకు దారితీసింది. ఫ్యాక్టరీల మూసివేత మరియు పెద్ద ఎత్తున ఉద్యోగ నష్టాలకు దారితీసింది. దురదృష్టవశాత్తు, గుజరాత్‌లో వజ్రాల పరిశ్రమతో సంబంధం ఉన్న 60 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. ఇది భారతదేశ వజ్రాల పరిశ్రమపై తీవ్రమైన ఆర్థిక, మానసిక ఒత్తిడిని ప్రతిబింబిస్తుంది. ఎకనామిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డేటా ప్రకారం.. బలహీనమైన ప్రపంచ మార్కెట్లు, తక్కువ ప్రాసెసింగ్ ఆర్డర్‌ల కారణంగా కఠినమైన వజ్రాల దిగుమతులు 2021–22లో %ఖూవి% 18.5 బిలియన్ల నుంచి 2023–24లో %ఖూ వి% 14 బిలియన్లకు 24.5 శాతం క్షీణించాయి. రష్యా–ఉక్రెయిన్ వివాదం ప్రపంచ వజ్రాల సరఫరా గొలుసుపై కూడా ప్రభావం చూపింది. ప్రధాన కఠినమైన వజ్రాల ఉత్పత్తిదారు రష్యాపై ఆంక్షలు వాణిజ్యాన్ని మరింత క్లిష్టతరం చేశాయి. ప్రపంచ వజ్రాల వ్యాపారాన్ని మందగించాయి.

# టీసీఎస్ నుండి విప్రో వరకు పడిపోయిన షేర్లు..



ఈరోజు మధ్యాహ్నం 12 గంటల లోపే స్టాక్ మార్కెట్ కుదేలయింది. ప్రముఖ ఐటీ కంపెనీల షేర్ల పతనం నుంచి స్టాక్ మార్కెట్ కోలుకోలేకపోయింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.15 శాతం పడిపోయింది. టీసీఎస్ నుండి Mphasis వరకు షేర్లు అదే బాటలో నడుస్తున్నాయి. ఈరోజు మధ్యాహ్నం 1.30 గంటల వరకు దీని షేర్లు 5.45 శాతం క్షీణతతో రూ. 3004.60 వద్ద ట్రేడవుతున్నాయి. ఈరోజు ఈ షేర్ రూ. 3156.35 వద్ద ప్రారంభమైంది. విప్రో షేర్లు దాని మునుపటి ముగింపు ధరతో పోలిస్తే 2.81% తగ్గి రూ.536.40 వద్ద ట్రేడవుతున్నాయి. ఎల్టీటీస్ 4 శాతం కంటే ఎక్కువగా పడిపోయి 5434.85కి చేరుకుంది. ఉదయం రూ. 5665 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. ఉదయం రూ.5320 వద్ద ప్రారంభమైన పెర్సిస్టెంట్ కూడా 3.77% తగ్గి రూ.5154కు చేరుకుంది. టాటా కంపెనీ టీసీఎస్ షేర్లలో 3.58 శాతం క్షీణత నమోదైంది. ఇప్పుడు రూ.4344 వద్ద ట్రేడవుతోంది. %ఎజూ% టెక్‌లో 3.28% క్షీణత ఉంది. ఇన్ఫోసిస్ కూడా దాదాపు 3% పడిపోయి రూ.1894కి చేరుకుంది. టెక్ మహీంద్రా 2.96 శాతం, కోఫోర్జ్ 2.73 శాతం, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ 1.77 శాతం పడిపోయాయి. ఐటీ కంపెనీల షేర్లలో ఈ క్షీణత స్టాక్ మార్కెట్ వృద్ధికి ముగింపు పలికింది. మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో సెన్సెక్స్ 170 పాయింట్లు పతనమై 82908 వద్దకు చేరుకుంది. నిఫ్టీ కూడా 62 పాయింట్లు పతనమై 25355 వద్దకు చేరుకుంది. మరోవైపు శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, స్టేట్ బ్యాంక్ వంటి షేర్లు టాప్ గెయినర్స్‌లో ఉన్నాయి.

# సెమీకండక్టర్ల తయారీకి మార్గాల అన్వేషణ



# తెలంగాణలోకి మళ్లీ వరుణ ప్రతాపం

తెలంగాణవాసులకు వాతావరణ శాఖ కీలక హెచ్చరిక చేసింది. మొన్నటివరకు భారీ వర్షాలతో వణికించిన వరుణుడు.. మరోసారి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీగా ఉన్నాడని.. వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలోనే.. రానున్న మూడు రోజుల పాటు రాష్ట్రంలో వరుణుడు తన ప్రతాపం చూపించేందుకు సిద్ధంగా ఉన్నాడని ఐఎండీ రెయిన్ అలర్ట్ ఇచ్చింది. సెప్టెంబర్ 21 నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురువనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. సెప్టెంబర్ 21వ తేదీన తెలంగాణలోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఇక.. సెప్టెంబర్ 22వ తేదీన ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. సెప్టెంబర్ 23వ తేదీన కూడా ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిజామాబాద్, నిర్మల్, కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సెప్టెంబర్ 24వ తేదీన కూడా.. రాష్ట్రంలోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ క్రమంలో.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొన్నటి వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.. వాగులు, వంకలు ఉన్న ప్రాంతాల్లో ఉన్న స్థానికులు మరికొంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక.. ఆంధ్రప్రదేశ్‌లో కూడా 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. పలు జిల్లాల్లో బలమైన గాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# స్కిల్ వర్సిటీని మీరే నడపాలి!

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. వీలైనంత వేగంగా తమ ఆలోచనలను ఆచరణలోకి తెచ్చామని, ఇకపై యూనివర్సిటీ బాధ్యతను బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు అప్పగిస్తున్నామని చెప్పారు. ఈ రంగంలో అనుభవంతో పాటు ప్రత్యేక గుర్తింపు ఉన్న మహీంద్రా ఆనంద్ స్కిల్స్ యూనివర్సిటీకి తన బ్రాండ్ ఇమేజీని తీసుకువస్తారనే నమ్మకం ఉందని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీలు ఈ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యువతకు నైపుణ్యాలు నేర్పించి ఉపాధి కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున యూనివర్సిటీకి 150 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. తెలంగాణలోని పారిశ్రామికవేత్తలు స్కిల్స్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని, యూనివర్సిటీ పూర్తి స్థాయి నిర్వహణకు కార్పస్ ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి సహకరించాలని కోరారు. దాతల పేర్లను లేదా వారి కంపెనీల పేర్లను ఈ భవనాలకు పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ లక్ష్యంగా.. తమ ప్రభుత్వం ఇప్పటి నుంచే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై దృష్టి సారిస్తుందని చెప్పారు. 200 ఎకరాల్లో స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పి.. 2028 ఒలింపిక్స్‌లో ఇండియాకు గోల్డ్ మెడల్ తీసుకురావాలనే లక్ష్యంతో క్రీడాకారులకు శిక్షణను అందిస్తామని ప్రకటించారు. యూనివర్సిటీ అభివృద్ధిలోనూ పాలుపంచుకోవాలని ముఖ్యమంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిధుల ఇబ్బంది లేదని, రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో వెయ్యి కోట్లు ఖర్చయినా భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆర్థిక సహకారానికి మించి, రాష్ట్రంలోని అందరు పారిశ్రామికవేత్తలు ఆశించినంత చొరవ ప్రదర్శించాలని.. తగిన భాగస్వామ్యం, బాధ్యతలను పంచుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. డిగ్రీలు, పీజీ పట్టాలు ఉంటే సరిపోదని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన లక్షల మంది యువకులు ఒక ఉద్యోగం ఇప్పించండని తన వద్దకువస్తున్నారని ముఖ్యమంత్రి తనకు ఎదురైన కొన్ని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఏటా లక్షల మంది యువకులు డిగ్రీలు, పీజీలు, ఇంజనీరింగ్ పూర్తి చేస్తున్నారని, అందరూ ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని చెప్పారు. మరోవైపు పరిశ్రమల అవసరాలకు సరిపడే మానవ వనరుల కొరత ఉందని ప్రస్తావించారు. ఈ అంతరాన్ని తొలిగించేందుకు స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పాలనే ఆలోచన చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అందరికీ సరిపడేన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవని, వివిధ రంగాలతో పాటు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు నేర్చుకుంటే యువత ఉపాధికి ఢోకా ఉండదని చెప్పారు.

### పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుందని చెప్పారు. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. సీఎం ఆలోచనల మేరకు త్వరలోనే స్కిల్ యూనివర్సిటీలో కొత్త కోర్సులు ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు.

### అందుకే ఒప్పుకున్నా: మహీంద్రా

తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న ముఖ్యమంత్రి ఆలోచన గొప్పదని యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. విజన్ ఉన్న సమర్థ నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అంటూ కొనియాడారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని సీఎం కోరగానే ఒప్పుకోవాల్సి వచ్చిందన్నారు. యువతను నిపుణులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆలోచించిన తీరులోనే దార్శనికత ఉందని అభినందించారు. ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించే గమ్యస్థానంగా తెలంగాణ నిలబడుతుందనడంలో సందేహం లేదన్నారు. సీఎం కల నిజం కావాలని, ఆయన ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు.

### వచ్చే నెల నుంచే కోర్సులు

స్కిల్స్ యూనివర్సిటీ దసరా తర్వాత కోర్సులు ఈ ప్రారంభించాలని యూనివర్సిటీ బోర్డు నిర్ణయించింది. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ(ఈఎససిఐ)లో తాత్కాలికంగా కోర్సులను నిర్వహించనుంది. హెల్త్ కేర్, ఈ–కామర్స్, లాజిస్టిక్స్ కోర్సులను ప్రారంభించనుంది. ఈ కోర్సుల నిర్వహణకు అపోలోతో పాటు ఏఐజీ, లెన్స్ కార్ట్, ఫ్లిఫ్ కార్ట్, అమెజాన్, ఆల్కార్గో, ప్రొ కనెక్ట్, ఓ9 సొల్యూషన్స్ కంపెనీలు ముందుకొచ్చాయి. తొలి ఏడాది రెండు వేల మందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు.

# ఇదేం ఘోరం గోవిందా!

(తిరుపతి): శ్రీవారి లడ్డూ ప్రసాదమంటే ఎంతో ప్రీతిపాత్రంగా భావిస్తుంటారు. హిందూ భక్తులకు అది అత్యంత ఇష్ట ప్రసాదం. అలాంటి పవిత్రమైన ప్రసాదంలో ఎద్దు, పంది తదితర జంతువుల కొవ్వు పదార్థాలతో కల్తీ అయిన నెయ్యిని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వినియోగించారని తేలడం శ్రీవారి భక్తకోటిని దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో లడ్డూ ప్రసాదం రుచి తగ్గిందన్న విమర్శలు, ఆరోపణలు మొదలయ్యాయి. తర్వాత ఇతర అన్న ప్రసాదాల విషయంలోనూ అవే తరహా ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అదే సమయంలో ఎంతోకాలంగా నాణ్యమైన నెయ్యి సరఫరా చేస్తున్న తమను టీటీడీ అధికారులు కావాలని పక్కన పెట్టారని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఆరోపించడం దీనికి బలం చేకూర్చింది. అప్పట్లో టీటీడీ యంత్రాంగం మొండిగా ముందుకెళ్లడంతో భక్తులు, హిందూ ధర్మ ప్రచారకులు, ప్రతిపక్ష నేతలూ సామాజిక మాధ్యమాల్లో, మీడియాలో ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం మినహా మరేమీ చేయలేకపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నెయ్యి నాణ్యతను పరీక్షించడంతో కల్తీ గుట్టు రట్టయింది. అభ్యంతరకర పదార్థాలు ఉన్నాయని రిపోర్టుతోసహా టీడీపీ ముఖ్యనేత ఆనం వెంకట్రమణారెడ్డి బహిర్గతం చేయడంతో శ్రీవారి భక్తుల్లో అలజడి రేగుతోంది. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడగా, 2020 ఫిబ్రవరి దాకా శ్రీవారి లడ్డూల నాణ్యత గురించి ఎక్కడా అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. కొవిడ్ తర్వాత 2020 డిసెంబరు నుంచీ భక్తుల్లో అసంతృప్తి కనిపిస్తూ వచ్చింది. లడ్డూల్లో మునుపటి రుచి గానీ, సువాసన గానీ, నాణ్యత గానీ లేదన్న ఆరోపణలు మొదలయ్యాయి. హిందూ ధర్మ ప్రచారకుడు రాధా మనోహర్ దాస్ తొలిసారి సామాజిక మాధ్యమాల్లో లడ్డూ నాణ్యతను ప్రశ్నించారు. అప్పట్లో ఈ అంశానికి దేశవ్యాప్తంగా ప్రచారం లభించింది. అప్పటి నుంచీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమంలో పలువురు భక్తులు లడ్డూ నాణ్యతపైన, అలాగే అన్న ప్రసాదాలపైన కూడా ఫిర్యాదులు చేయడం ఎక్కువైంది. లడ్డూ రుచికరంగా లేకపోవడంతో పాటు రెండు రోజులకే పాడవుతోందన్న ఫిర్యాదులు పెరిగాయి. ఇక అన్న ప్రసాదాల విషయంలో అయితే అన్న ప్రసాద సత్రంలో భోజనం చేసిన సుమారు 20 మంది భక్తుల బృందం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అన్నం తింటుంటే గడ్డి తింటున్నట్టు ఉంది. మేము భక్తులమా లేక పశువులమా?" అని సిబ్బందిపై విరుచుకుపడుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా అప్పట్లో వైరల్ అయింది. అయినా అప్పటి టీటీడీ పాలకమండలి దీన్ని కొట్టి పారేసింది. కానీ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే రాష్ట్రంలో దెబ్బతిన్న వ్యవస్థల ప్రక్షాళనను టీటీడీ నుంచే ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇందులో భాగంగా కొన్నేళ్లుగా భక్తులనుంచి తీవ్ర విమర్శలు వస్తున్న లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యతపై కొత్త ఈవో శ్యామలరావు దృష్టి పెట్టారు. అప్పటికి ఐదేళ్లుగా తమిళనాడుకు చెందిన కంపెనీ సహా ఐదు సంస్థలు తిరుమలకు నెయ్యిని సరఫరా చేస్తున్నాయి. ఈవో శ్యామలరావు నెలపాటు పోటు కార్మికులు, అన్న ప్రసాదాల తయారీ విభాగం కార్మికులు, అధికారులతో తరచూ సమావేశమై సమీక్షించారు. ఏయే వస్తువులు వాడుతున్నారు? ఎంత పరిమాణంలో? ఎక్కడి నుంచీ సేకరిస్తున్నారు? వాటి నాణ్యత ఎలా వుంది? పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలు ఏమిటి? అని ఆరా తీశారు. లడ్డూ సహా అన్నప్రసాదాల నాణ్యత తగ్గడానికి ప్రధాన కారణం నాణ్యత లేని నెయ్యి అని ఆయన దృష్టికి వచ్చినట్టు తెలిసింది. దీన్ని నిర్ధారించుకోవడానికి ఈ కంపెనీలు సరఫరా చేస్తున్న నెయ్యి శాంపిల్‌ను పరీక్షల నిమిత్తం గుజరాత్‌లోని ఎన్‌డీడీబీకి చెందిన అనుబంధ ల్యాబ్‌కు పంపించారు. జూలై 8న పంపగా వాటి రిపోర్టు అదే నెల 16వ తేదీన వచ్చింది. అందులో.. తమిళనాడుకు చెందిన కంపెనీ అందిస్తున్న నెయ్యిలో భారీగా కల్తీ జరిగినట్టు నివేదిక తేల్చింది. దీంతో తమిళనాడుకు చెందిన సంస్థ నుంచి నెయ్యి సరఫరాను నిలిపివేశారు. మిగతా సంస్థలను నాణ్యతను పాటించాలని హెచ్చరించారు. నందినీ నెయ్యి సరఫరాను పునరుద్ధరించారు. ఈ వ్యవహారం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో చంద్రబాబు దీనిపై తీవ్రంగా స్పందించారు. బాధ్యులపై చర్యలకు ఆదేశించారు.

# కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్: త్వరలోనే కొత్త తెల్ల రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రేషన్ కార్డులు పొందడానికి అర్హతలున్న ప్రజలు సంవత్సరాల తరబడి నిరీక్షిస్తూనే ఉన్నారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోగా, బీఆర్ఎస్ హయాంలో రెండున్నర సంవత్స రాల క్రితం మళ్లీ ఆ ప్రస్తావన వచ్చింది. 2021 జూన్‌లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటనతో కొత్త కార్డుల ప్రక్రియ తెరపైకి రాగా, అర్హతగల వారి నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించారు. రెండున్నరేళ్లు గడిచినా తిరిగి కొత్త కార్డుల ఊసే ఎత్తకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈరోజు(గురువారం) తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రేషన్ కార్డుల జారీకి విధివిధానాలు త్వరగా రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అక్టోబరు 2 నుంచి దరఖాస్తులు స్వీకరించాలని సీఎం రేవంత్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో తెలంగాణలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండి, అర్హతగల వారికి త్వరలో కొత్త రేషన్ కార్డుల జారీకి మోక్షం కలగనుంది. ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందజేసే క్రమంలో విధివిధానాలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సబ్ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. ఈ మేరకు కొత్త రేషన్ కార్డుల జారీ కోసం క్యాబినెట్ స్థాయిలో సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్‌గా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను సభ్యులుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం అవసరమైన విధి విధానాలను రూపొందించి సబ్ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేయనుంది. సబ్ కమిటీ సిఫార్సు మేరకు రేషన్ కార్డుల జారీ విషయమై రేవంత్ ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. ఆరోగ్య శ్రీ ప్రయోజనం కోసం కొందరు తెల్లకార్డులు తీసుకుంటుండటంతో....ప్రజా పంపిణీ వ్యవస్థకు,



ఆరోగ్య శ్రీ పథకానికి వేర్వేరుగా తెల్లరేషన్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టనున్నట్లు ఇటీవల సమావేశమైన సబ్ కమిటీ పేర్కొంది. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం పట్టణాల్లో రూ. 2 లక్షల్లోపు, గ్రామాల్లో రూ. లక్షన్నర వార్షికాదాయం లేదా మాగాణి 3.50 ఎకరాలు లేదా చెల్క 7.5 ఎకరాల్లోపు ఉన్నవారికే తెల్ల కార్డులు ఇవ్వాలని ప్రతిపాదించింది. మరోవైపు దారిద్ర్య రేఖకు దిగువన (బీపీఎల్) ఉన్నవారు ఎవరూ తెల్లకార్డు అవకాశం కోల్పోకుండా అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయంతో దరఖాస్తు చేసుకున్న వారిలో ఆనందం వెల్లివిరుస్తోంది.

# దమ్ముంటే తిరుపతికి వచ్చి ప్రమాణం చేయాలి

తిరుమల లడ్డూ వ్యవహారం క్రమంగా తీవ్రరూపం దాల్చుతోంది. గత ప్రభుత్వ హయాంలో వెంకటేశ్వరస్వామి లడ్డూలో జంతువుల కొవ్వు వాడారని సీఎం చంద్రబాబు ఆరోపించడం, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆ వ్యాఖ్యలను ఖండించడం తెలిసిందే. కుటుంబంతో సహా వచ్చి ప్రమాణం చేస్తానని, చంద్రబాబు కూడా వచ్చి ప్రమాణం చేయాలన్నారు. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైవీ సుబ్బారెడ్డికి దమ్ముంటే తిరుపతికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. నేను తిరుపతిలోనే ఉన్నా... వైవీ వస్తారా? అని అడిగారు. నాటి వైసీపీ ప్రభుత్వం సామాన్య భక్తులను స్వామివారికి దూరం చేసిందని విమర్శించారు. ధరలను విపరీతంగా పెంచేసిందని ఆరోపించారు. ధరలు పెంచితే ఏమవుతుందని నాడు వైవీ అహంకార ధోరణితో మాట్లాడారని మండిపడ్డారు. పింక్ డైమండ్ ను కూడా రాజకీయం చేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వాళ్లు ఇవాళ నా రెడ్ బుక్ చూస్తే భయపడుతున్నారు అని వ్యాఖ్యానించారు. రేణిగుంట విమానాశ్రయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో లోకేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "అన్న ప్రసాదంలో నాణ్యత లేదు, తిరుమల లడ్డూ సైజుతో పాటు నాణ్యత కూడా తగ్గిపోయింది. నేను చంద్రగిరిలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఆ ఏడుకొండల వైపు చూసి జగన్ కు చెప్పాను... మీరు ఆ ఏడుకొండల జోలికి వెళ్లొద్దు... సర్వనాశనం అయిపోతారని చెప్పాను. కానీ వినలేదు. తిరుమలలో కనీవినీ ఎరుగని అవినీతి చేశారు. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారు" అని వివరించారు.

# వ్యక్తిగత అవసరాలకు ఇసుక పూర్తి ఉచితం

అమరావతి, సెప్టెంబరు 19 : ఉచిత ఇసుక హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వ్యక్తిగత అవసరాల కోసం వాగులు, వంకల నుంచి ఇసుకను పూర్తిగా ఉచితంగా తీసుకెళ్లవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గురువారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఉచిత ఇసుక నూతన పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ పోర్టల్ ద్వారా ప్రజలు 24 గంటలూ ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా, ఎక్కడి నుంచైనా, ఏ సమయంలోనైనా ఇసుక బుకింగ్ చేసుకోగలిగే విధంగా పోర్టల్ విధానాన్ని నవీకరించాలన్నారు. అయితే తర్వాతి రోజుకు అందుబాటులో ఉన్న ఇసుక మాత్రమే బుక్ అవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజల సౌకర్యార్థం దానిని వారం రోజులకు పెంచాలని ఆయన ఆదేశించారు. దీనివల్ల 7 రోజుల్లో అందుబాటులో ఉండే ఇసుకను ఎవరైనా బుక్ చేసుకునే వెసులుబాటు లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇసుకను పొందగలిగే విధంగా పారదర్శకతకు పెద్దపీట వేయాలన్నారు. చిన్న చిన్న వాగులు, వంకల్లో ఉండే ఇసుకను సమీప గ్రామాల ప్రజలు ఉచితంగా తీసుకెళ్లే విషయంలో ఇబ్బందులు పెట్టవద్దని, వారు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎలాంటి రుసుం చెల్లించకుండా ఇసుక తీసుకెళ్లగలిగేలా నిబంధనలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో అక్రమ రవాణా, అక్రమ మైనింగ్‌కు అవకాశం లేకుండా అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. విజిలెన్స్ వ్యవస్థను పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. నూతన ఇసుక పోర్టల్ ద్వారా ఇసుక సరఫరాపై వివిధ దశల్లో అనుక్షణం నిఘా ఉంటుందని చెప్పారు. అధికారులు మొదలుకొని రవాణాదారుల వరకు ఎవరూ తప్పులు చేయలేని విధంగా పోర్టల్‌ను రూపొందించినట్లు వివరించారు. మరోవైపు.. ఇసుక సరఫరా విధానాన్ని థర్డ్ పార్టీ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ తనిఖీలు నిర్వహిస్తుందని చెప్పారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా టోల్‌ఫ్రీ నంబరు 1800 599 4599కు లేదా ఈ–మెయిల్ dmgapsan-dcomplaints@yahoo.com ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుంచి తిరిగి సమాచారం అందిస్తారని సీఎంకు మంత్రి వివరించారు. గనులు, భూగర్భ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా మాట్లాడుతూ.. రాష్ట్రమంతా ఒకే విధంగా రవాణా చార్జీలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇసుక రవాణా లారీల యజమానులు ఎక్కువ మొత్తాలను వసూలు చేస్తే చర్యలు తీసుకునేలా నిబంధనలను రూపొందించామన్నారు. లారీలకు జీపీఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఉచిత ఇసుక సరఫరాపై ఎప్పటికప్పుడు వినియోగదారుల స్పందన తెలుసుకుంటామని తెలిపారు.

# న్యాయం చేయండి

అమరావతి, సెప్టెంబరు 19 వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ తనపై పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని ముంబై నటి కాదంబరి జెత్వానీ హోం మంత్రి అనితను కోరారు. తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని విన్నవించారు. గురువారం అమరావతి సచివాలయంలో హోం మంత్రితో ఆమె భేటీ అయ్యారు. గత ంలో తనను అక్రమ కేసులో అరెస్టు చేసి మానసిక వేధింపులకు గురి చేసినందుకు తనకు ప్రభుత్వం పరిహారం ఇప్పించాలని కోరారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తన తల్లిదండ్రులు, న్యాయవాదితో హోం మంత్రిని కలిసి తనకు న్యాయం చేయాలని కోరినట్లు చెప్పారు. కాగా, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ... జెత్వానీ ఐ ఫోన్లను రెండు సార్లు అనధికారికంగా ఓపెన్ చేయాలని చూశారన్నారు. జెత్వానీ మీద కేసును విత్‌డ్రా చేసుకుంటే ఆమె మీద పడిన మచ్చ పోతుందన్నారు.

### కేసులో ఎవరున్నా శిక్షపడేలా చేస్తాం: అనిత

జెత్వానీ కేసులో ఎంతటి వారున్నా శిక్షపడేలా చేస్తామని హోంమంత్రి అనిత అన్నారు. సచివాలయంలో కుటుంబ సభ్యులతో సహా తనను కలిసిన జెత్వానీకి మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్ అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకున్నామని గుర్తుచేశారు. అందుకు ప్రభుత్వం, హోంమంత్రికి జెత్వానీ కృతజ్ఞతలు తెలిపారు. కేసు ముగిసే వరకూ విజయవాడలో ఉన్నప్పుడు తనకు భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

# జానీ మాస్టర్ కోసం మంచు మనోజ్ ఏమన్నారంటే..

డ్యాన్స్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ (%ఝఱఅఱ ఝుర్‌వతీ%) లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. దీనిని పై నటుడు మంచు మనోజ్ (%మీఱఅఎ్టబ మీఱఅశీయ%) ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ పెట్టారు. "జానీ మాస్టర్.. కెరీర్ పరంగా ఈ స్థాయికి వచ్చేందుకు మీరు ఎంతలా శ్రమించారో అందరికీ తెలుసు. ఈరోజు మీపై ఇలాంటి ఆరోపణలు రావడం చూస్తుంటే నా హృదయం ముక్కలవుతుంది. నిజం ఎప్పటికైనా బయటపడుతుంది. తప్పు, ఒప్పు ఎవరిది అనేది చట్టం నిర్ణయిస్తుంది. ఒక మహిళ తన స్వరాన్ని వినిపించినప్పుడు పారిపోవడం అనేది సమాజానికి, రానున్న తరాలకు ఒక ప్రమాదకరమైన సందేశాన్ని ఇస్తుంది. జానీ మాస్టర్.. నిజాన్ని ఎదుర్కొండి. మీరు ఏ తప్పూ చేయకపోతే పోరాటం చేయండి. మీరు దోషి అయితే.. దానిని అంగీకరించండి" అని పోస్టులు పేర్కొన్నారు. ఈ కేసు విషయంలో వేగంగా స్పందించి చర్యలు తీసుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్‌లకు అభినందనలు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని ఇది తెలియజేస్తుంది. మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఇచ్చిన మాట ప్రకారం ఉమెన్స్ ప్రొటెక్షన్ సెల్‌ని వెంటనే సిద్ధం చేయాలని కోరుతున్నా. దానికంటూ ప్రత్యేకంగా సోషల్‌మీడియా ఖాతాలు ఏర్పాటు చేయండి. మన పరిశ్రమలోని మహిళలకు గళంగా నిలవండి. ఇబ్బందుల్లో ఉన్న మహిళల బాధను వింటామనే విషయాన్ని ప్రతి మహిళకు తెలియజేయండి. ఈ క్లిష్ట పరిస్థితుల్లో అండగా నిలబడిన మన పరిశ్రమ పెద్దలు, కో వర్కర్స్‌కు నా మద్దతు తెలియజేస్తున్నా. న్యాయం, గౌరవం అనేది మాటల్లో మాత్రమే కాకుండా చేతల్లోనూ చూపించే విధమైన సమాజాన్ని నిర్మిద్దాం. కూతురు, సోదరి, తల్లి.. ఇలా ప్రతి మహిళ కోసం ఈ పోరాటం. వారికి అన్యాయం జరగకుండా చూద్దాం" అని మనోజ్ కోరారు. "2017లో జానీ మాస్టర్ పరిచయమయ్యాడు. 2019లో అతని బృందంలో అసిస్టెంట్‌గా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తోపాటు నేను, మరో ఇద్దరు అసిస్టెంట్స్ వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే టీమ్ నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పనిచేయలేదని బెదిరించసాగాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో అనేకమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ కారావ్యాన్‌లో ఇబ్బందికరంగా ప్రవర్తించేవాడు. తన లైంగిక వాంఛలు తీర్చమని కోరాడు. అలా చేయనుందుకు ఒకసారి జుట్టు పట్టుకుని తలను అద్దానికి వేసి కొట్టాడు. మతం మారి.. తనను పెళ్లి చేసుకోవాలని ప్రెజర్ చేశాడు. ఆ వేధింపులు భరించలేక అతని టీమ్ నుంచి బయటకొచ్చేశాను. నన్ను సొంతంగా పని చేసుకో నివ్వకుండా, ఇతర ప్రాజెక్టులు రాకుండా ఇబ్బంది పెట్టాడు. ఆగస్టు 28న మా ఇంటి గుమ్మానికి గుర్తుతెలియని వ్యక్తులు ఓ పార్సిల్ వేలాడదీశారు. 'మగబిడ్డకు అభినందనలు. కానీ జాగ్రత్తగా ఉండు' అని అందులో రాసి ఉంది" అని సదరు లేడీ కొరియోగ్రాఫర్ ఫిర్యాదులో పేర్కొంది. దాదాపు ఆరేళ్లగా జానీ మాస్టర్ బృందంలో పని చేసిన బాధితురాలు అతని టీమ్ నుంచి బయటకు వచ్చేసి సొంతంగా కొరియోగ్రఫీ మొదలుపెట్టింది. శర్వానంద్ నటించిన మనమే చిత్రానికి ఆమె కొరియోగ్రఫీ చేసింది. ఈ ఏడాది ప్రకటించిన 70వ జాతీయ పురస్కారాల్లో జానీ మాస్టర్ ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా అవార్డు వరించింది. ధనుష్, నిత్యామీనన్ నటించిన తమిళ చిత్రం 'తిరుచిత్రంబలం' చిత్రానికిగానూ ఆయనకు జాతీయ పురస్కారాన్ని ప్రకటించారు.

# ఉర్దూలో చదివినా.. హిందీలోనే పరీక్షలు



న్యూఢిల్లీ : బోర్డు పరీక్షలను హిందీ, ఇంగ్లీషు భాషల్లోనే రాయాలంటూ సీబీఎస్ఈ జారీ చేసిన ఆదేశాలు ఉర్దూ మీడియం స్కూల్స్‌కు తలనొప్పిగా మారాయి. హిందీ, ఇంగ్లీషులో కాకుండా ఇతర భాషలలో బోర్డు పరీక్షలు రాయటానికి అనుమతించకూడదని సీబీఎస్ఈ తీసుకున్న నిర్ణయంపై మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ)లోని మూడు ఉర్దూ మీడియం పాఠశాలలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హైదరాబాద్, దర్భంగా (బీహార్)లోని మనూ 'మోడల్ స్కూల్స్' ఉర్దూలో విద్యను అందిస్తున్నాయి. భాషా పరంగా ఏ మాధ్యమాన్నీ అధికారికంగా గుర్తించని ఈ పాఠశాలలు సీబీఎస్ఈకి అనుబంధంగా ఉన్నాయి. బోర్డు అనుమతి లేకుండా హిందీ, ఇంగ్లీష్‌లలో కాకుండా ఇతర భాషల్లో జవాబు పత్రాలు రాసి ఉంటే వాటిని మూల్యాంకనం చేయరాదని సీబీఎస్ఈ పాలక మండలి జూన్‌లో నిర్ణయించింది. మనూ 2010లో మూడు మోడల్ పాఠశాలలను ప్రారంభించింది. వీటిలో రెండు పాఠశాలల అధికారులు తమ మాధ్యమం ఉర్దూ అన్న పూర్తి అవగాహనతో సీబీఎస్ఈ తమకు అనుబంధాన్ని మంజూరు చేసిందని చెప్పారు. మనూ పాఠశాలల విద్యార్థులకు 2020 వరకు ఇంగ్లీష్, హిందీతో పాటు ఉర్దూ భాషలలో ప్రశ్నపత్రాలు లభించేవనీ, 2021 నుంచి బోర్డు ఉర్దూ ప్రశ్నపత్రాలను అందించటం నిలిపివేసిందని చెప్పారు. గత మూడేండ్లుగా, ఈ మూడు స్కూళ్ల విద్యార్థులకు ప్రశ్నపత్రాలను ఆంగ్లం, హిందీలో పంపినప్పటికీ.. ఉర్దూలోనే సమాధానాలు రాయటం కొనసాగించారు. అయితే, సీబీఎస్ఈ తాజా నిర్ణయంతో ఈ పాఠశాలల విద్యార్థులు ఇకపై ఉర్దూలో సమాధానాలు రాయటానికి వీలుండదు.

# పాక్ మంత్రి సంచలన వ్యాఖ్యలు



ఆర్టికల్ 370పై పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370కి సంబంధించిన విషయంలో కాంగ్రెస్- నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ) కూటమి వైఖరితో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ఏకీభవిస్తుందని తెలిపారు. తాజాగా ఆయన ఓ మీడియా చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-ఎన్సీ కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370, 35A పునరుద్ధరించే విషయంలో పాకిస్థాన్, కాంగ్రెస్-ఎన్సీ కూటమి ఒకే వైఖరితో ఉన్నాయని స్పష్టం చేశారు. కశ్మీర్‌లో మొదటి దశ ఎన్నికలు పూర్తైన నేపథ్యంలోనే ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ఆసిఫ్ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగించే వారివైపే నిలుస్తుందని మండిపడింది. 'పాకిస్థాన్ ఒక ఉగ్రదేశం. కశ్మీర్‌పై కాంగ్రెస్, ఎన్సీ వైఖరిని సమర్థిస్తుంది. గురుపత్వంత్ పన్నూన్ నుంచి పాక్ వరకు, రాహుల్, కాంగ్రెస్ నిరంతరం భారతదేశ ప్రయోజనాలకు విరుద్ధమైన వారి వైపు ఎలా నిలుస్తారు? అని బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా విరుచుకుపడ్డారు. కాగా, ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తామని ఎన్సీ హామీ ఇవ్వగా, కాంగ్రెస్ ఈ అంశంపై మౌనంగా ఉంది. దానిని తన ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చలేదు. అయితే, కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదాను పునరుద్ధరించడానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని పలుమార్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలు ప్రధాన్యత సంతరించుకున్నాయి..

# హర్యానా అసెంబ్లీ ఎన్నికలు.. కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల



చండీగఢ్ : త్వరలో హర్యానా అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను తాజాగా విడుదల చేసింది. ఎంఎస్‌పికి చట్టబద్ధత, కులగణన సర్వేతో పాటు ఏడు హామీలను కాంగ్రెస్ ఇచ్చింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏడు హామీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఖర్గేతోపాటు, కాంగ్రెస్ హర్యానా చీఫ్ ఉదరు భాన్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, హర్యానా ఎన్నికల ఏఐసిసి పరిశీలకులు అశోక్‌గెహ్లాట్, అజరు మాకెన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రటించిన ఈ హామీలకు 'సాత్ వాదే, పక్కే ఇరాదే' అనే పేరుపెట్టాం. మేము ప్రకటించిన ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. అందుకే ఈ హామీలకు ఈ పేరు పెట్టాం' అని ఆయన అన్నారు. ఈ హామీల ప్రకారం మహిళా సాధికారిత కింద గ్యాస్ సిలిండర్ రూ. 500లకే కాంగ్రెస్ ఇవ్వనుంది. ప్రతినెలా 18-60 ఏళ్ల లోపు ఉన్న మహిళలందరికీ రూ. 2000 ఇస్తామని ఆ పార్టీ వాగ్దానం చేసింది.సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతినెలా రూ.6 వేలు పెన్షన్. అలాగే ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స, కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కులగణనలో సర్వేలో క్రీమీ లేయర్ పరిమితిని రూ.6 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు. అక్టోబర్ 5వ తేదీన హర్యానా ఎన్నికలు జరగనుండగా, 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి.

# రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడుల విధ్వంసం

రష్యా క్షిపణులు, ఆయుధాల డిపోపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో విరుచుకుపడింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి జరిపిన డ్రోన్ దాడులతో.. ఆయుధ డిపోను నేలమట్టం చేసి పెను విధ్వంసం సృష్టించింది. ఈ డిపోలో అణ్వాయుధాలను మోసుకెళ్లే క్షిపణులు, స్వల్పశ్రేణి ఇస్కందర్ మిసైల్స్, టోచ్కా-యూ బాలిస్టిక్ క్షిపణులు, గైడెడ్ ఏరియల్ బాంబులు, ఆర్టిలరీ షెల్స్ ఉన్నట్లు ఉక్రెయిన్ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ సరిహద్దులకు 470 కిలోమీటర్లు.. మాస్కోకు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న ట్వెర్ ప్రావిన్స్‌లోని టొరోపెట్స్ నగరంలో రష్యా భారీ ఆయుధ డిపో నిర్వహిస్తుంది. ఈ విషయాన్ని రష్యా 2018లోనే ప్రకటించింది. కాగా టొరోపెట్స్ నగరంపై రాత్రిపూట డ్రోన్ల దాడి జరిగిందని రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ నివేదించింది. సోషల్ మీడియాలో డిపో ఆవరణలో భారీ పేలుడు, అనేక భవనాలు మంటలను చూపుతున్న వీడియోలు వైరల్ గా మారాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఉక్రెయిన్ తన సరిహద్దుల్లోని ఐదు వేర్వేరు ప్రాంతాల నుంచి ఈ ఆయుధాగారాన్ని లక్ష్యంగా చేసుకుని, 52 గైడెడ్ క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. అయితే.. ఏ తరహా డ్రోన్లను ప్రయోగించారనేదానిపై ఉక్రెయిన్ సైనికవర్గాలు వివరాలను వెల్లడించలేదు. రష్యాకూడా 46 క్షిపణులను గాల్లోనే పేల్చేసినట్లు ఆ దేశ అధికారిక వార్తాసంస్థ ఆర్ఐఏ పేర్కొంది. అయితే.. మూడు గైడెడ్ క్షిపణులు లక్ష్యాన్ని తాకినట్లు ఉక్రెయిన్ ప్రకటించింది. ఫలితంగా ఆయుధాగారం అగ్నికి ఆహుతైంది. సుమారు ఆరు కిలోమీటర్ల మేర భూకంపం వచ్చిందా? అన్నట్లుగా భూమి కంపించినట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ ప్రావిన్స్‌లో 11 వేల జనాభా ఉంటుందని, అయితే.. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేసింది. రష్యా నెటిజన్లు మాత్రం.. పేలుడు ధాటికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల్లోని ఇళు కూలిపోవడం.. పైకప్పులు ఎగిరిపోవడం వంటి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ముందడుగు..

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రూపొందించిన నివేదికకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న కమిటీ సిఫార్సులను ఆమోదించింది. దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. దేశ ప్రజాస్వామ్యాన్ని మరింత శక్తిమంతంగా, భాగస్వామ్యయుతంగా మార్చే కీలక ముందడుగుగా పేర్కొన్నారు. ఉన్నతస్థాయి కమిటీకి నాయకత్వం వహించినందుకు, నివేదిక రూపకల్పనలో భాగంగా అన్ని వర్గాలతో విస్తృత చర్చలు జరిపినందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు అభినందనలు తెలిపారు.

'ఒక దేశం- ఒకే ఎన్నికలు' విధానాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల ప్రక్రియ సులభతరం అవుతుందని, తద్వారా వేగవంతమైన ఆర్థికాభివృద్ధి సాధ్యమని కమిటీ తన నివేదికలో పేర్కొంది. పదేపదే ఎన్నికల వల్ల వలస కార్మికులు పలుమార్లు ఓటేయడం కోసం సెలవులపై తమ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని.. దీంతో ఉత్పత్తిలో అంతరాయం కలుగుతోందని వెల్లడించింది. దీన్ని నివారించాలంటే జమిలి ఎన్నికలే ఏకైక పరిష్కారమని పేర్కొంది. దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. 18 రాజ్యాంగ సవరణలను ప్యానల్ సిఫార్సు చేసింది.

# 21న ఢిల్లీ సిఎంగా అతిషి ప్రమాణం..!



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిషి మర్లేనా ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారం విషయంపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారం ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సిఎం పదవికి రాజీనామా చేయడం, అతిషిని కొత్తగా సిఎంగా ఎన్నుకోవడం తెలిసిందే. కొత్త ప్రభుత్వంలో ఎవరికి కేబినెట్‌లో చోటు దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతుంది. కేబినెట్‌లో పాత మంత్రులతో పాటు మరో కొత్త ముఖాలకు సైతం ఛాన్స్ దక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేబినెట్‌లో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణాలు సమతూకంపై పార్టీ కసరత్తు చేస్తున్నది. షెడ్యూల్డ్ కులానికి చెందిన ఒకరికి మరొకరికి అవకాశం దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాగే, ప్రస్తుత మంత్రివర్గాన్ని మార్చేందుకు సిఎం సానుకూలంగా లేరనే సమాచారంతో ప్రస్తుత మంత్రులకు మంత్రివర్గంలో చోటు దక్కవచ్చని భావిస్తున్నారు. కేబినెట్ బెర్తుల కోసం పలువురు ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు. సోమనాథ్ భారతి, దుర్గేష్ పాఠక్, సంజీవ్ ఝా, దిలీప్ పాండే, మహేంద్ర గోయల్ జనరల్ కేటగిరిలో పోటీలో ఉన్నారు.

# విదేశీ విద్యార్థులకు కెనడా షాక్.. స్టడీ పర్మిట్ల సంఖ్య తగ్గింపు!



విదేశీ విద్యార్థులకు కెనడా ప్రభుత్వం షాక్ ఇచ్చింది. అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్యను మరింత తగ్గించనున్నట్టు తెలిపింది. ఆదేశ ప్రధాని జస్టిన్ ట్రూడో ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు.'గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం 35 శాతం తక్కువగా విదేశీ విద్యార్థులకు అనుమతి మంజూరు చేస్తున్నాం. ఇది వచ్చే ఏడాది నాటికి మరో 10 శాతం తగ్గుతుంది. విద్యార్థులు కెనడాలోకి రావడం దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరమే అయినప్పటికీ కొందరు వ్యక్తులు ఈ వ్యవస్థను నాశనం చేస్తున్నారు. దానిని నియంత్రించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని తెలిపారు. కెనడాలో నెలకొన్న గృహ సంక్షోభం నేపథ్యంలో ట్రూడో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అంతేగాక లిబరల్ ప్రభుత్వంపై పెరుగుతున్న రాజకీయ ఒత్తిడి నేపథ్యంలోనే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. 2025 నాటికి అంతర్జాతీయ విద్యార్థులకు ఇచ్చిన స్టడీ పర్మిట్‌ల సంఖ్యను 4,37,000కి తగ్గిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 2023లో మంజూరు చేసిన 5,09,390 అనుమతులతో పోలిస్తే ఇది భారీ తగ్గింపు కావడం గమనార్హం. 2024 మొదటి ఏడు నెలల్లో కేవలం కెనడా 1,75,920 స్టడీ పర్మిట్‌లను జారీ చేసినట్టు ఇమ్మిగ్రేషన్ అధికారులు తెలిపారు. ఇక 2025లో జారీ చేసే స్టడీ పర్మిట్‌ల సంఖ్య 2026లోనూ అలాగే ఉండనున్నట్టు తెలుస్తోంది. కాగా, అంతకుముందు కూడా కెనడా ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. 2026 నుంచి శాశ్వత నివాసితులకు ఇమ్మిగ్రేషన్‌ను పెంచడాన్ని ఆపివేస్తామని హామీ ఇచ్చింది. గ్రాడ్యుయేషన్ తర్వాత కొంతమంది విద్యార్థులకు వర్క్ పర్మిట్‌లను ఇవ్వడం ఆపివేస్తున్నట్లు తెలిపింది. కాగా, కెనడా తాజా నిర్ణయంతో భారత్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. ఎందుకంటే కెనడాకు భారత్ నుంచే ఎక్కువ మంది విద్యార్థులు వెళ్తుంటారు. 2022లో కెనడాలోని 5,50,000 మంది అంతర్జాతీయ విద్యార్థులలో 2,26,000 మంది భారతీయ విద్యార్థులే ఉన్నారు.

అయితే, రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతల కారణంగా 2023లో ఈ సంఖ్య తగ్గింది. కెనడాలో ప్రస్తుతం 4.27 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నట్టు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డేటాలో పేర్కొంది.

# 12నెలల్లో ఆక్రమిత ప్రాంతాల నుండి వెళ్లిపోండి !



ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో చట్టవిరుద్ధంగా వుండడాన్ని 12మాసాల్లోగా నిలుపు చేయాలని డిమాండ్ చేస్తూ పాలస్తీనా రూపొందించిన తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ మరికొద్ది గంటల్లో ఆమోదించనుంది. ఐక్యరాజ్య సమితి వార్షిక సమావేశాలకు న్యూయార్క్‌కు ప్రపంచ నేతలు రానున్న నేపథ్యంలో ఈ చర్య ఇజ్రాయిల్‌ను ఏకాకిని చేస్తుంది. ఈ నెల 26న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ప్రసంగించనున్నారు. అదే రోజు పాలస్తీనా అధ్యక్షుడు మహ్మూద్ అబ్బాస్ కూడా ప్రసంగిస్తారు. పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ ఆక్రమణలు, అక్రమ ఆవాసాల నిర్మాణం అంతా చట్టవిరుద్ధమని, అక్కడ నుండి వెంటనే వైదొలగాలని జులైలో అంతర్జాతీయ న్యాయస్థానం పేర్కొంది. ఆ తీర్పును ముసాయిదా తీర్మానం స్వాగతించనుంది. సాధ్యమైనంత త్వరగా ఈ తీర్పును అమలు చేయాలని కోరింది. జనరల్ అసెంబ్లీ ముసాయిదా తీర్మానం మాత్రం 12మాసాల గడువును ఇస్తోంది. ఈ నెల్లో పాలస్తీనాకు అదనపు హక్కులు, బాధ్యతలు లభించిన నేపథ్యంలో మొదటిసారిగా పాలస్తీనా అథారిటీ లాంఛనంగా ఈ ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అసెంబ్లీ హాల్‌లో ఐక్యరాజ్య సమితి సభ్యుల మధ్య ఒక సీటును పాలస్తీనాకు కేటాయించడంతో పాటూ ముసాయిదా తీర్మానాలు ప్రతిపాదించే హక్కు కూడా పాలస్తీనాకు లభించింది. "ప్రతి దేశానికి ఒక ఓటు వుంది. యావత్ ప్రపంచం మనల్ని వీక్షిస్తోంది." అని పాలస్తీనా రాయబారి రియాద్ మన్సూర్ మంగళవారం వ్యాఖ్యానించారు. మంచి చరిత్ర వైపు నిలబడండి. అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా వ్యవహరించండి.

# లెబనాన్ పేలుళ్లు.. 32కు చేరిన మృతుల సంఖ్య

లెబనాన్‌లో పేజర్లు, వాకీటాకీలు పేలిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 32కు చేరుకుంది. మొత్తంగా 3,250 మందికి పైగా గాయపడ్డారు. పేజర్లు పేలిన ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోగా, వాకీటాకీలు పేలి 12 మంది మృతి చెందినట్టు లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. వరుస పేలుళ్ల ఫలితంగా 60 ఇళ్లు, 15 కార్లు, డజన్ల కొద్దీ ద్విచక్ర వాహనాలు దగ్ధమైనట్టు తెలిపింది. సహాయక చర్యలు చేపట్టేందుకు అగ్నిమాపక సిబ్బందిని మోహరించారు. ఈ దాడులకు ఇజ్రాయెల్ కారణమని హిజ్బొల్లా ఆరోపిస్తోంది. ఈ అటాక్స్‌పై హిజ్బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా గురువారం ప్రసంగించనున్నట్టు తెలుస్తోంది

. అలాగే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యూఎన్ఎస్సీ) సైతం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. లెబనాన్‌లో పేజర్ పేలుడులో ఇరాన్ రాయబారి మోజ్తాబా అమానీ ఒక కన్ను దెబ్బతిందని, అతని మరో కంటికి కూడా గాయాలయ్యాయని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ సభ్యులు తెలిపారు. అతడిని చికిత్స నిమిత్తం టెహ్రాన్‌కు తరలించనున్నట్టు వెల్లడించారు. లెబనాన్ సమాచార మంత్రి జియాద్ మకారి మీడియాతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ నేరాలకు తమ దేశం భయపడలేదని తెలిపారు. ఇది కొత్త రకమైన యుద్ధం అని దీనిపై పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. లెబనీస్ సార్వభౌమాధికారంపై దాడి జరిగినందున, హిజ్బొల్లాకు సహకరిస్తామని వెల్లడించారు. మరోవైపు పేలుళ్లపై ఇజ్రాయెల్ అధికారికంగా స్పందిచలేదు. అయితే భద్రతా వర్గాలు మాత్రం ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొస్సాద్ పేలుళ్లకు కారణమని భావిస్తున్నాయి.

# నీటి సంరక్షణలో భాగస్వామ్యం బలోపేతం..

## ఇండియా, ఈయూ మధ్య కీలక ఒప్పందం



యూరోపియన్ యూనియన్ (ఈయూ), భారత్‌లు 8వ ఇండియా వాటర్ వీక్ సందర్భంగా బుధవారం జరిగిన సదస్సులో కీలక నిర్ణయం తీసుకున్నాయి. నీటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి.విక్టోరియా, టాంగన్యికా సరస్సు వంటి ప్రధాన నీటి వనరులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. స్థిరమైన పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఆవిష్కరణలు, సాంకేతికత బదిలీ చేసుకునేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ఈయూ రాయబారి హెర్వ్ డెల్ఫిన్ మాట్లాడుతూ..'ఈయూ టీమ్ 8వ ఇండియా వాటర్ వీక్‌లో భాగం కావడం ఆనందంగా ఉంది. మా ఎనిమిది సంవత్సరాల సహకారం భాగస్వామ్య నైపుణ్యం ముఖ్యమైన నీటి సవాళ్లను అధిగమించగలదని నిరూపించింది. భారత్‌తో మా భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి, ఆఫ్రికాతో కలిసి పని చేయడానికి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం' అని తెలిపారు. జలవనరుల సమగ్ర నిర్వహణ కోసం జల్ శక్తి మంత్రిత్వ శాఖ రూపొందించిన వ్యూహాలకు మద్దతు ఇవ్వడం ద్వారా భారతదేశ నీటి రంగానికి ఇండియా-ఈయూ వాటర్ పార్టనర్‌షిప్ (ఐఈడబ్లూపీ) గణనీయంగా దోహదపడిందని జల్ శక్తి సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి తెలిపారు.